ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# ఓడిన అభ్యర్థి ఇంటిపై దూసుకెళ్లిన ట్రాక్టర్



## నలుగురికి గాయాలు

**ఎల్లారెడ్డి, డిసెంబర్- 15(ప్రజా జ్యోతి)**
ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి కుటుంబ సభ్యులపై ఓ వ్యక్తి అకారణంగా ట్రాక్టర్ తో ఢీకొట్టిన సంఘటన ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు%ా% సోమార్పేట్ గ్రామంలో సర్పంచిగా ఓడిపోయిన అభ్యర్థి బాలరాజు కుటుంబ సభ్యులను గెలిచిన అభ్యర్థి కుర్మ పాపయ్య తమ్ముడు చిరంజీవి ట్రాక్టర్తో ఢీకొట్టినట్లు బాధితులు తెలిపారు. బాలరాజు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని మొదట ఎల్లారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. ఎల్లారెడ్డిలోని ప్రధాన హైదరాబాద్ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై బాధితులు, వారి మద్దతుదారులు నిరసనకు దిగారు. బాధితుల రాస్తారోకోతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న డీఏస్పీ శ్రీనివాసులు, సీఐ రాజారెడ్డి, ఎస్సై మహేశ్ పరిస్థితిని అదుపులోకి తీసుకోని బాధితులకు నచ్చజెప్పి ధర్నాను విరామింపజేశారు.



# కల్దుర్కి సర్పంచ్ ఎన్నికల్లో అవకతవకలు

## రీకౌంటింగ్‌కు డిమాండ్.



**బోధన్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**
బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామ సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎంఫీఆర్) నేతృత్వంలో పార్టీ నాయకులు సోమవారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
11.12.2025 న నిర్వహించిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కల్దుర్కి గ్రామంలో ఆరుగురు అభ్యర్థులు పోటీ చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపులో బీజేపీ అభ్యర్థి న్యాలం శ్రీనివాస్ (గుర్తు: టీవీ రిమోట్) మరియు అధికార పార్టీ అభ్యర్థి జొన్నల నరేందర్ రెడ్డి (గుర్తు: ఫుట్‌బాల్) ఇద్దరికీ సమాన ఓట్లు వచ్చినట్లు ప్రకటించినప్పటికీ, చెల్లని ఓట్లను అధికార పార్టీ అభ్యర్థికి జోడించడం ద్వారా ఎన్నికల నిర్వహణ అధికారి అనైతికంగా వ్యవహరించారని ఎంపిఆర్ ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారుల దుర్వినియోగం జరిగి, బలవంతంగా అధికార పార్టీ అభ్యర్థిని విజేతగా ప్రకటించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే పారదర్శకంగా మళ్లీ ఓట్ల రీకౌంటింగ్ నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. న్యాయం జరగకపోతే న్యాయపోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మండల ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, సీనియర్ నాయకులు చీలం భాస్కర్ రెడ్డి, కల్దుర్కి సర్పంచ్ అభ్యర్థి న్యాలం శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ మాధవరావు, బూత్ అధ్యక్షులు శివ, రామ్‌గౌండ, వార్డు సభ్యులు మహేష్‌తో పాటు బీజేపీ నాయకులు వినోద్, మోహన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి

**- ఐఐటి విద్యార్థికి సత్యశోధక్ నగదు పురస్కారం.**

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 15 (ప్రజాజ్యోతి)**
గ్రామీణ ప్రాంతంలో చదివి ప్రతిష్టాత్మకమైన ఉన్నత విద్యా సంస్థలో సీటు సాదించడం అభినందనీయమని, విద్యార్థులు అవకాశలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. సోమవారం సత్యశోధక్ పాఠశాలలో ఐఐటీ, బనారస్ హిందు యూనివర్సిటీ, వారణాసికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి బట్టు సిద్ధార్థ్ కు "రావుట్ల చిన్న నర్సయ్య స్మారక సత్యశోధక్ నగదు పురస్కారం" ? 10000/- ( పది వేలు ),ప్రత్యేక జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రం అందించి సత్కరించడమైనది. (సిరికొండ మండలం గడ్డమీది తండా గ్రామానికి చెందిన బట్టు రాంచందర్, వనితల కుమారుడు సిద్ధార్థ్ పదవ తరగతి (2022-23)వరకు సత్యశోధక్ పాఠశాలలో చదివి 9.8 జి పిఎ సాధించి సిరికొండ మండల్ టాపర్ గా నిలిచాడు. హైదరాబాద్ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని ఐఐటీ, బనారస్ హిందు యూనివర్సిటీ, వారణాసిలో ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్నాడు ) ఈ సందర్భంగా ఆర్. నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పట్టుదల, క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విజయానికి సోపానమని పాఠశాల స్థాయిలో చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా సంపూర్ణ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు ప్రయత్నించాలని, ఆధునిక పోటీ ప్రపంచంలో నైపుణ్యాలతో కూడిన విషయ పరిజ్ఞానం కల్గిన వారికి మంచి అవకాశాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు రాంచందర్, వనిత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖతం - మేడపాటి ప్రకాష్ రెడ్డి

**బోధన్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు భారతీయ జనతా పార్టీ ప్రతినిధులకు పట్టం కట్టారని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ%ొ% ప్రజల్లో స్పష్టమైన మార్పు మొదలైందని, ఇకపై ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులకు చుక్కలు చూపించక తప్పదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ కానుందని కాంగ్రెస్ కు బలమైన ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ అని అన్నారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని జోస్యం చెప్పారు. అదే సమయంలో భాజపా సిద్ధాంతాలు,




అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి వలస వచ్చిన పలువురు నాయకులకు పార్టీ కండువాలు కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షుడు పసులోటి గోపి కిషన్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, సాలూర మండల అధ్యక్షుడు గంగాధర్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాణాకలాన్ లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం.

**బోధన్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**



ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూర కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడపాటి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ప్రజాప్రతినిధుల సమిష్టి సహకారంతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింతల్ వారి రవి, వార్డు సభ్యులు అసది సాయిలు, మెట్టు శ్రీకాంత్, గుండ లక్ష్మి, మంగల్పాడు దేవెందర్, గెంటే కవిత, కాలంచ శ్రీకాంత్, అగుర్త వినోద్, గుండారం లక్ష్మి, టేకులపల్లి వినోద్, కామలాకర్, చిన్నరెడ్డి, బంజ గంగాధర్, గుండా శ్రీనివాస్, ఇసపల్లి గంగారం, సాయి కిరణ్, నిఖిల్, శేషికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూతన సర్పంచులు

నాగిరెడ్డిపేట్,డిసెంబర్15(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన గోలిలింగాల గ్రామా సర్పంచ్ బుర్రకాయల రోజా బాబు, పోచారం గ్రామా సర్పంచ్ నిరుడి సంజీవరావు తో పాటు పాలకవర్గ సభ్యులు సోమవారం హైదరాభాద్ లోని ఎమ్మెల్యే నివాసంలోఎమ్మెల్యే మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.గ్రామాభివృద్ధికి కృషి చేయాలనీ,ఎల్లప్పుడూ తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ గౌడ్, లింగం, శివకుమార్,కిరణ్ కుమార్,యాదాగౌడ్,గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ని కలిసిన హుస్సేన్ నగర్ నూతన సర్పంచ్ మల్లేష్




నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 15 (ప్రజా జ్యోతి) రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన హుస్సేన్ నగర్ నూతన సర్పంచ్ జిల్లా మల్లేష్ యాదవ్ సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన జిల్లా మల్లేష్ వార్డు మెంబర్లు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు కలిసిన వారిలో కేశిరెడ్డి శ్రీనివాస్, దూమల గంగారెడ్డి, జాఫర్, తినేటి నరేష్, గాండ్ల రాజు వి డి సి కమిటీ గ్రామస్తులు తదితరులు కలసిన వారిలో ఉన్నారు.

## జానకంపేట్‌లో నూతన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం.



బోధన్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు జయవర్ధన్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ తన సర్పంచ్ ప్యానల్‌లో గెలుపొంది ఉపసర్పంచ్‌గా ఎన్నికైన నీలం కృష్ణకు, అలాగే వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన గ్రామ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రవికుమార్, బొక్కెన శ్రీనివాస్, గ్రామ యువకులు పెరిక రవికుమార్, శాల పోతన్న, మిద్దె సంపత్, షేక్ హైమద్, అబ్దుల్ హమీద్, వహీద్, సయ్యద్ నహీం, షేక్ నజీర్, షేక్ అఖిల్, షేక్ షేకిల్, నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 6గొర్రెల చోరీ బాధితుని పిర్యాదు

**రామారెడ్డి డిసెంబర్ 15(ప్రజా జ్యోతి)**


రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఆరు గొర్రెలు తన కొట్టం నుండి దొంగతనానికి గురైనట్లు, బాధితుడు రాజయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో రామారెడ్డి ఎస్సై పి రాజశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఫిర్యాదుదారుడు నాగారం రాజయ్య తెలిపిన వివరాల ప్రకారం,అదే గ్రామానికి చెందిన వ్యక్తి పై అనుమానం ఉన్నట్లు పిర్యాదులో తెలపడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై పీ.రాజశేఖర్ తెలిపారు.

## ఇంటిలో చోరీ బాధితుని ఫిర్యాదు

**రామారెడ్డి డిసెంబర్ 15(ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో భవానిపేట సుమన్ నివాస గృహంలో, శనివారం సాయంత్రం బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగిలి పోయి ఉండగా, ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి అందులో ఉన్న కొంత నగదు సుమారు 70 వేల రూపాయలు , 1/2 తులం బంగారం పోయినట్లు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.రాజశేఖర్ తెలిపారు.

## నూతన సర్పంచ్ కు అభినందన



**రామారెడ్డి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం లో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా బండి ప్రవీణ్ కుమార్ , ఉప సర్పంచ్ నవీన్,లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ సుధాకర్ పులి పటేల్, యువ నాయకుడు బండారు శేఖర్,లు నూతన సర్పంచ్ కు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కు ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ

**ఇందల్వాయి, డిసెంబర్ 15,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన ఆరేటి రఘు 14న జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన శుభ సందర్భంగా టిఆర్ఎస్ మాజీ మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, మాట్లాడుతూ గ్రామ ప్రజలు రఘు పై ఉన్న నమ్మకాన్ని చూసి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు గ్రామ ప్రజల నమ్మకాన్ని హెూమ్ము చేయకుండా ముందుకు నడవాలని ఆయన సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి దాసు లు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

